# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

TUESDAY, 23rd MARCH 1954

**VOLUME VI—No. 3**

PRINTED BY
THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1955

PRICE, 6 annas

## *CONTENTS*

| | Pages |
|---|---|
| Condolence resolution on the death of Sri Avutu Rami Reddi. | 161 to 167 |

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Tuesday, the 23rd March 1954.**

The Assembly met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

**[*Note.*—(*) An asterisk at the commencement of the speech indicates correction by the Member.]**

## CONDOLENCE RESOLUTION.

The Hon. Sri T. Prakasam:—Mr. Speaker, Sir, it is now my sad duty to move the following resolution:—

This House places on record its deep sense of sorrow at the demise of Sri Avutu Rami Reddi, late Member of Duggirala and conveys its deep sympathy to the members of his bereaved family.

ఇది ఇంగ్లీషులో చదివాను. మన House లో మెంబరుగాఉన్నటువంటి అవుతు రామిరెడ్డిగారు చనిపోయినారు. అందుచేత వారియొక్క మరణానికి మనందరియొక్క విచారం తెలుపుతూ వారి కుటుంబంవారికి మన సానుభూతిని తెలుపుతున్నామని ఇంగ్లీషులో వ్రాసిన మాటల్లో చదవ బడిఉన్నాయి. శ్రీ రామిరెడ్డిగారు చాలా మంచివాడు. చాలా కాలం నుంచి పనిచేస్తున్నవాడు. ఆయన మనందరకు బాగా తెలిసిన మనిషి. ఆయన, నేను మొన్న కృష్ణ దాటి ఇవతలికి వచ్చేప్పటికి, అందరూ ఆఫీసర్లూ ఉన్నప్పటికీ అక్కడ అరేంజిమెంట్సు సరిగా లేకపోతే వెంటనే తన కారు తీసుకువచ్చి దానిలో నన్ను తీసుకుపోయాడు. ఆయన ఇప్పుడేకాదు చాలా కాలం నుంచీ అందరికీ తెలిసిన మనిషి. అవుతు రామిరెడ్డి అంటే చాలా పెద్దపెద్ద కార్యక్రమాలలో పనిచేసినవాడు. అన్నిటిలోను చాలా న్యాయంగా ఉండేవాడు. అతను ఎప్పుడు మాట్లాడినా కూడా లేచి తనకు తోచిన సంగతి అంతా చెప్పి, అఖరికి పార్టీ నిబంధనకు లోబడి పనిచేసిన మెంబరు. చాలా పట్టుదల కలిగి పార్టీ నిబంధనలకు లోబడినవాడని ఒప్పుకుంటాను. అటు వంటి మంచివాడిని మనం ఈ రోజున మన మధ్య లేకుండా పోగొట్టు కున్నాం.

The Hon. Sri N. Sanjeeva Reddi :—అధ్యక్షా! ఈ విచారకర మైన వార్తను ఉదయాన్నే విన్నాను. తెనాలినుంచి telephone లో నాకు ఈవార్త అందచేశారు. శ్రీ రామిరెడ్డిగారు గత రెండు నెలలుగా జబ్బుతో ఉంటు న్నారు. అయనది చాలా చిన్నవయస్సు. ఏదో జబ్బుగా ఉన్నాడు, త్వర లోనే ఆరోగ్యవంతుడై మన దగ్గరకు రాగలడని అనుకున్నాంగాని ఇంత త్వర

]The Hon. Sri N. Sanjeeva Reddi] [23rd March 1954

లోనే మన అందరినికూడా వదలిపోతారని అనుకోలేదు. అయన నాకు చాలా కాలంనుంచి స్నేహితుడు. ఆఖరికి జైళ్ళలోకూడా మాతో కలిసి వుండేవాడు. చాలా మంచి మనిషి. ఎప్పుడూ ఎవరినీ పల్లెత్తు మాటకూడ అని ఎరుగడు. అంతే కాకుండా అయననుంచి మేము చాలా మంచి మాటలు వింటూండే వాళ్ళం. అందరూ మాట్లాడిన తరవాత, తన అభిప్రాయాన్ని తెలిపిన, ఎంతో సవ్యంగా న్యాయంగా ఉన్నట్టనిపించేది. చాలా నిష్కల్మషమైన హృదయం. అయన చాలాకాలంనుంచి గుంటూరు జిల్లాబోర్డు మెంబరుగాను, వైస్-ప్రెసిడెంట్ గాను వుండి పనిచేశారు. అందరిచేత మంచివాడని అనిపించుకొన్న పెద్దమనిషి. అలాంటివారిని మనం ఈనాడు కోల్పోయాం. కాంగ్రెస్ పార్టీకి ఒక కొండలాటి బలం ఇస్తుండేవాడు. నీతినియమాలు కలిగిన వ్యక్తి. ఎన్ని కష్టాల్లో వున్నప్పటికి వాటిని ఎదుర్కొని నిలవగలిగితే అది మనిషియొక్క నీతికి నిదర్శనం. తన అప్తులు అనేవాళ్ళుకూడా తనకు ఎదురుతిరిగినా తన నీతిని నిలబెట్టుకొన్నాడు. అయన కాంగ్రెస్ పార్టీకి చెందినవాడు కాబట్టి అయన్నుగురించి ఎక్కువగా చెప్పకూడదు. అలాటి సభ్యుని పోగొట్టుకున్నందుకు ఈ అసెంబ్లీ చాలా విచారిస్తున్నది. అందులోను మా పార్టీకి చెందినవారు కాబట్టి నాకు ఎక్కువ విచారం కలిగిస్తున్నది. ఇంతకంటె ఎక్కువ చెప్పవలసిన పనిలేదు. అయన ఈనాటి వ్యక్తికాదు. అలాటి మంచి వ్యక్తి, గుణవంతుడు, ఉత్తముడు పోయినందుకు చాలా విచారిస్తున్నాను. కాంగ్రెసు పార్టీ తరఫున నేను మా విచారాన్ని వెలిబుచ్చుతున్నాను.

**Sri T Nagi Reddi**:—అధ్యక్షా! గౌ॥ప్రకాశంపంతులుగారు, సంజీవ రెడ్డిగారు యిచ్చిన అభిప్రాయములతో యేకీభవిస్తూ ప్రతిపక్షం తరఫున శ్రీ రామిరెడ్డిగారి కుటుంబానికి నా సానుభూతిని అందచెయ్యమని విజ్ఞప్తి చేస్తున్నాను. రామిరెడ్డిగారు ఒక వింతైన మనిషి. అసెంబ్లీలో కూర్చున్నప్పుడు బయటవున్నప్పుడు ప్రతి ఒక్కరితోను అతి జాగ్రత్తగాను కులాసాగాను మాట్లాడుతూవుండడం మేము ఎరుగుదుము. వారు మితభాషి అనే విషయం వారు అసెంబ్లీలో వున్నప్పుడు బయట సాధారణంగా పరిచయంవున్న సందర్భంలోను అందరికి తెలుసు. వారీనాడు మనకు అసెంబ్లీలో లేకపోవడం చాలా లోటు. ఈ సందర్భంలో ఎక్కువగా చెప్పవలసిన విషయాలు లేవు. పంతులుగారు, సంజీవరెడ్డిగారు చెప్పినదానితో యేకీభవిస్తూ ప్రతిపక్షం తరఫున మా సంతాప సానుభూతులను తెలియబరుస్తున్నాను.

**Sri G. Latchanna**:—అధ్యక్షా! కీ॥ శే॥ రామిరెడ్డిగారితో ప్రజాసేవా రంగంలో అంతగా నాకు పరిచయము లేకపోయినప్పటికి గత రెండేండ్లనుంచి వారిని చూస్తూవుంటే మన నాగిరెడ్డిగారు చెప్పినట్లు వారు తొణకని నిండుకుండ మాదిరిగా వుండే వ్యక్తి అనే దానితో ఏకీభవిస్తున్నాను. ఎంత సాఫీగా, ఎంత సౌమ్యంగా వారు సంచరించినప్పటికి కార్యదీక్షలో మాత్రము వారు గట్టి వ్యక్తి అనే సంగతి సభ్యులము తెలుసుకోగలము. తన ప్రాంతంలో ఏదైనా కార్యక్రమము కొనసాగించుకొనుటకు పట్టుదల కార్యదీక్ష వున్నప్పటికి

తనయొక్క ఘనతనుగాని, ప్రతిభనుగాని ప్రకటించుకోడానికి ప్రయత్నం ఏ రూపంలోను చేయని సౌమ్యమూర్తి, నిరాడంబర జీవి అని చెప్పుకోతగ్గ వ్యక్తి. అటువంటి వ్యక్తి మన మధ్యనుండి పోవడమనేది మొత్తం మన శాసనసభ అంతటికి తీరని కొరత. అందులో అకాల మరణమనేది మనయొక్క దురదృష్టమని చెప్పవలసి వుంటుంది. అటువంటి రామిరెడ్డిగారియొక్క అకాల మరణానికి ముఖ్యమంత్రిగారు తెచ్చిన తీర్మానంతో యేకీభవిస్తూ వారి కుటుంబానికి కృషికార్‌లోక్ పార్టీవారి తరపున నా సానుభూతిని తెలియ జేస్తున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah:—అధ్యక్షా ! రామిరెడ్డిగారితో నాకు చాలా సన్నిహితత్వం వుంది. 1936 లో కాంగ్రెస్ తరఫున వారిని గుంటూరు నియోజకవర్గంలో అభ్యర్థిగా పెట్టినప్పుడు, అది మా నియోజకవర్గం అయినందున, మేము తిరిగి ఆయనను గెల్పించాము. కాంగ్రెస్ తరఫున వారు రెండు సార్లు జిల్లా బోర్డు వైస్-ప్రెసిడెంటుగా ఎన్నుకోబడ్డారు. నేను అప్పుడు సివిల్ బోర్డు మెంబరుగా వున్న కారణంచేత మేము కలిసి పని చెయ్యడానికి అవకాశం కల్గింది. వారు చాలా సౌమ్యమూర్తి. నవ్వు వచ్చే ఒక చిన్న విషయము. ఎన్నికల రోజుల్లో మీటింగులకు పోవాలంటే ఒకటి రెండు నిమిషాలు నిద్రపోయివస్తున్నానని చెప్పేవారు. ఆఖరుకు యెన్నికల రోజుల్లో కూడా జంకూ గొంకూ లేని నిండుకుండ. క్రిందటి యెన్నికలలోకూడా వారు గెలిచారు. ఇతరులతో కలిసి మెలిసి వుండేవాడు. మంచి స్నేహపాత్రుడు. ఈమధ్య నాకు ఆయనతో అభిప్రాయ బేదాలు వచ్చాయి. కాని పూర్వపు మైత్రి మాత్రం చెక్కు చెదరకుండా నడుపుకోగలిగాము. మా కిద్దరికి 'ఏమోయి' అని పిలుచుకునేటంత చనువు. అటువంటి మిత్రుడు పోవడమువల్ల చాలా బాధగా వుంది. శాసనసభలో కూడా ఏమీ ఒడుదుడుకులు లేకుండా వున్న వ్యక్తి. చివరకు కాంగ్రెసు సభ్యుడుగానే చనిపోయారు. జిల్లా బోర్డులో మొన్నటివరకు ఆయన సభ్యుడుగా వున్నారు. గుంటూరు పౌర జీవితంలో ఆయన చాలా బాధ్యత గల్గిన వ్యక్తిగా వున్నారు. వారి పూర్వైన కొల్లిపర హైస్కూలుకు చాలా సేవచేశారు. ఆయన వ్యక్తిగతంగా చాలా సరదా మనిషి. గుంటూరుజిల్లా చరిత్రలో మాకు చాలానష్టం కలిగిందని తెలియ జేస్తూ నా సానుభూతిని నా మిత్రుల సానుభూతిని వారి కుటుంబానికి తెలియ పర్చవలసినదిగా కోరుతున్నాను.

Sri R. Lakshminarasimham Dora :—అధ్యక్షా! రామిరెడ్డి గారి మరణానికి మా పార్టీ తరఫున సంతాపాన్ని తెలియ పరుస్తున్నాను జీవులకు మరణము ధృడము. మిగిలేది మంచి చెడ్డలు మాత్రమే. రామిరెడ్డిగారు శాసన సభలలోను తాను సేవచేసిన ప్రజలలోను మంచి కీర్తిని సంపాదించి ధన్యజీవులైనారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చునని విశ్వసిస్తున్నాను.

[23rd March 1954

Sri Pragada Kotaiah:—అధ్యక్షా ! మిత్రులు రామి రెడ్డిగారి మరణాన్ని వినడంతోటే చాలా బాధపడ్డాను. ఈ సందర్భంలో గౌ॥ ప్రకాశం పంతులుగారు, సంజీవ రెడ్డిగారు ఇతర మిత్రులుచెప్పిన అన్ని విషయాలతోను యేకీభవిస్తు అటువంటి మిత్రుణ్ణి కోల్పోయినందుకు, ముఖ్యంగా ఒక వుత్తమ ప్రజాసేవకుణ్ణి, తోటి శాసన సభ్యుణ్ణి కోల్పోయినందుకు నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

Sri N. Ramabhadraraju :—అధ్యక్షా! అవుతు రామిరెడ్డి గారు చనిపోయిన వార్త వినగానే నేనేకాదు, మిత్రులందరము ఎంతబాధపడినామో వారి తీర్మానమునుబట్టి వారి మాటలను బట్టి తెలుస్తుంది. అవుతు రామిరెడ్డి గారు నాకు ఈ రోజునుంచి గాదు 1945 ఆ ప్రాంతంనుంచి మిక్కిలి ప్రేమ పాత్రుడైన స్నేహితుడు. నేను ఆయన కాంగ్రెసు ఎన్నికలలో పని చెయ్యడం జరిగింది. అంతేగాక ఈ మధ్య మొన్నటి ఎన్నికలలో ఆయననెగ్గిన తర్వాత మన ముందు శాసన సభ్యుడుగావుండే కార్యక్రమము నడిపిస్తూ వుంటే ముచ్చటగా వుండేది. పంతులు గారు, సంజీవరెడ్డి గారు చెప్పినట్లు ఆయన ఒక మహా వ్యక్తి. క్రమశిక్షణకు, పార్టి నియమాలకు అనుగుణంగా నడచుకునే వ్యక్తి. చాలా నిండైన మనిషి. మితభాషి. ముఖ్య విషయాలను ఆయన మనస్సులో వుంచుకుని నడిచే వ్యక్తి. అటువంటి వ్యక్తి మన శాసనసభలో లేకుండా, ఇంత చిన్న వయస్సులోనే అకాల మరణాన్ని పొందడమువల్ల మన మనస్సులో చాలా బాధ కలుగుతోంది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా పార్టి తరవున సంతాపాన్ని తెలియపరుస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

* Sri M. Venkatasubba Reddi:—అధ్యక్షా! అవుతు రామి రెడ్డి గారితో నాకు స్వయంగా పరిచయం లేకపోయినప్పటికి పంతులుగారు, సంజీవ రెడ్డిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఈ సందర్భంలో వివరించిన అభిప్రాయాలు రామిరెడ్డిగారియొక్క మిత భాషిత్వము, వారి సాత్విక స్వభావ మును గురించి చెప్పకనే చెప్పుచున్నవి. ఆంధ్రరాష్ట్రం యేర్పాటైనప్పటి నుంచి జబ్బు కారణంగా వారు అసెంబ్లీకి రాలేకపోయినందుకు ఆంధ్ర దేశంలో శాసన సభ ద్వారా ఉపయోగపడలేక పోయినందుకు చాలా విచా రిస్తున్నాను. మొన్నటినుంచీ అసెంబ్లీ హాలులో పట్టిన తేనె పట్టు ద్వారా ఒక మంచిగాని, చెడుగాని జరుగవచ్చునని చాలామంది సభ్యులు అభిప్రాయ పడుతూ వుండేవారు. బహుశా అది రామి రెడ్డిగారి నిర్యాణాన్ని సూచించ వచ్చునే మూఢ విశ్వాసం నాకు లేకపోయినప్పటికీ ఆ సంఘటన చాలా మంది సభ్యుల అభిప్రాయంతో ఏకీభవిస్తూన్నదని తెలియజేస్తూ ఈ సందర్భంలో వారి కుటుంబానికి ప్రజా సోషలిస్టు పార్టీ తరఫున మా యొక్క విచారాన్ని తెలియజేస్తున్నాను.

23rd March 1954]

Sri CH. S. R. V. P. Murti Raju :—అధ్యక్షా ! అవుతు రామి రెడ్డిగారి మరణవార్త మన అందరికీకూడా చాలా బాధకరమైనది. నేను చాలా విచారిస్తున్నాను. వారియొక్క ఆత్మ శాంతికొరకై మనమంతా Assembly తరఫునా, అన్ని పార్టీల తరఫునా, దేవునిప్రార్థించాలి. వారి కుటుంబానికి మా Andhra Legislators' Club తరఫున, ఈ Assembly తరఫునా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియపరుస్తున్నాను.

Sri K. Krishna Rao :—ఇది ఆంధ్ర రాష్ట్ర Assembly ఏర్పడిన తరువాత 140 మందిగల కుటుంబంలో కొరత కల్గించినదన్నమాట. అవుతురామి రెడ్డిగారు చాలా గొప్ప వ్యక్తి, ఇటువంటివ్యక్తులు, వారు ఏ పార్టీకి చెందినా శాసన సభా గౌరవాన్ని ప్రతిష్టని ముందుకు తీసుకుపోయేవారు. అటువంటివారు చనిపోవడం చాలా విచారకరమైన విషయం. నా తరఫునా, నా స్నేహితుల తరఫునా నా సానుభూతిని విచారగ్రస్థులైన వారి కుటుంబానికి తెలియజేస్తున్నాను.

* Sri S. Vemiah :—On behalf of my Party I deeply associate myself with the sentiments expressed by the leaders and other Hon. Members. అవుతు రామిరెడ్డిగారు మన మధ్యన లేకుండా పోవడం చాలా విచార గ్రస్థమైన విషయము. ఆయన మరణ వార్తను విన్నంతనే చాలా బాధపడ్డాను. ఒక మాట మట్టేమే ముట్టీసే మిల్ గయా ఆత్మా పరమాత్మసే మిల్ గయా—అనివుంది.

Sri A. Venkataramiah :—అధ్యక్షా ! ఈనాడు ఉదయం ఒక పిడుగులాంటి వార్త విన్నాను. ఈ వార్తవల్ల నా హృదయానికి పిడుగు లాంటి దెబ్బ తగిలింది. నాకు మనస్సు పాడైపోయి చాలా బాధగా ఉంది. మాకు కాంగ్రెస్ పార్టీలో రామిరెడ్డిగారు పెద్దగా ఉంటూఉండేవారు. నాకు ముఖ్యంగా పెద్దగా ఉంటూ, అన్ని పరిస్థితులలోను, అన్ని వ్యవహారాలలోను అండదండగా ఉండేవారు. తెనాలి తాలూకా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలో కూడా నాకు చాలా సహాయ పడేవారు. వారి మృతికి నేను చాలా బాధ పడుతున్నాను. దుఃఖ సముద్రంలో మునిగినవారి కుటుంబానికి నా సానుభూతిని అందజేయవలసినదిగా కోరుతున్నాను.

* Sri M. Hanumantha Rao :—అధ్యక్షా ! అవుతు రామి రెడ్డి గారు మరణించారు. ఇది విచార కరమైన విషయం. చాల విచారకరమే; ముఖ్యంగా వారు మా గుంటూరు జిల్లానుంచి వచ్చారు. మాకు, వారికి చాలా తీవ్రమైన బేధాభిప్రాయాలున్నాయి. కాని వారు ఎంతో పట్టుదల గలవారు. ఏదైనా పనిచేయదలచుకుంటే ఆ పనిని అసమానమైన పట్టుదలతో ఎలాగైనా సాధించేవారు. అటువంటి పట్టుదల ఉండడం ఎవరికైనా చాలా అవసరం పట్టుదల అనుసరణీయమైనదే. ఈ సందర్భంలో వారి కుటుంబానికి సంతాప సాను భూతులను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

Sri K. Venkiah:—అధ్యక్షా! రామిరెడ్డిగారి మరణవార్త గుంటూరు జిల్లా నుంచివచ్చిన శాసన సభ్యులకు చాలా విచారమును కల్పించిన సంగతి వేరే చెప్పనవసరం లేదు. వారు 1938 నుంచీకూడా నాకు పరిచితులు. వారితో వున్నటువంటి పరిచయమునుబట్టి, వారు ఏ రాజకీయాలలో ఉన్నా, ఆయన అనుకొన్న పనిని నిర్వహించాలనే పట్టుదలగల్గిన మనిషి అని మనవిచేసున్నాను. ఆయన మరణవార్త మాకు చాలా విచారకరమైనది. వారి కుటుంబానికి గుంటూరు జిల్లా శాసన సభ్యుల తరఫున సానుభూతిని తెలియజేసున్నాను.

Mr. Speaker:—My friends and brother members, I was very closely associated with the departed Rami Reddi even during his father's lifetime. Sri Rami Reddi's father was known to me when I was practising as a lawyer at Guntur in 1928. Afterwards we were co-members in the District Board, Guntur. In 1932, when the Board had to be formed of fully elected members—previously there was nomination—we were returned as co-members. He was vice-President of the District Board from 1932 to 1935. Even after that, when I was not in politics, he was in politics and we were meeting each other very often and from 1952 onwards we were co-members in the composite State and here also. It is very unfortunate that he was not able to attend more than one meeting of this Assembly after the inauguration of the Andhra State. Sri Rami Reddi was the most calm-going gentleman. He may be said to be Ajata Satru. There was not a man who was his foe. Even when he had to hold violently different views from others, there was not a single occasion when I heard him utter even a single harsh word. He was, like his father, of a charitable disposition. He was helping many a poor student. Just as you hon. Members, brother Members of this Assembly feel, I also feel extremely sorry for the death of Sri Rami Reddi at an age just below 50. He met with a premature death. I entirely associate myself with the feelings and sentiments of sorrow expressed by the Hon. the Chief Minister, the Deputy Chief Minister, the Leader of the Opposition and other brother members. We will convey our condolences to the bereaved members of his family and pass this resolution unanimously. In token of the great grief which has stricken us, let us stand in silence for one minute.

23rd March 1954]

The question is:

"This Assembly places on record its deep sense of sorrow at the demise of Sri Avutu Rami Reddi, late Member of Duggirala, and conveys its deep sympathy to the members of his bereaved family."

The motion was carried *nem con* all members standing.

I adjourn the House till 9 a.m. to-morrow.

The Assembly then adjourned to meet again at 9 a.m. on Wednesday, the 24th March 1954.